రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

వర్గల్,మే 26: పంటసాగులో రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని మండల వ్యవసాయాధికారి శేషశయన రైతులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం 30 కిలోల పచ్చిరొట్ట బ్యాగును 50శాతం సబ్సిడీపై ఇస్తుందన్నారు. ఒక బ్యాగు 2 నుంచి 5 ఎకరాల వరకు ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.పచ్చిరొట్టితోపాటు జీలుగ విత్తనాలు అంబార్

రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందజేస్తున్న ఏవో శేషశయన

పేటలోని ఫర్టిలైజర్ సర్వీస్ సెంటర్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలి

చేర్యాల, మే 26 : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా గత రెండేండ్లుగా చేర్యాల పట్టణంలో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడారు. చేర్యాలలో మూసివేసిన పాఠశాల పేరిట శ్రీ చైతన్య స్కూల్ కొనసాగిస్తున్నందున క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. విద్యా శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, విద్యా సంవత్సరంలో కోట్లాదిరూపాయలు వసూలు చేస్తున్న పాఠ

చేర్యాలలో మాట్లాడుతున్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేశ్

శాల నిర్వాహకులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే యాసిన్, మండల ఉపాధ్యక్షుడు గీరుకు అభినయ్, పోతుగంటి ప్రశాంత్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ముందస్తు అరెస్ట్

కొమురవెల్లి, మే 26 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం సీఎం ఇంటి ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం మండల భవన నిర్మాణ కార్మిక నాయకులను వేకువజామునే పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి కొమురవెల్లి పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ప్రధానకార్యదర్శి పచ్చిమడ్ల స్వామిగౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామన్నారు. లేబర్ కార్డుల కోసం ప్రభుత్వానికి కోట్ల రూపాయలు చెల్లించామని, మేము చెల్లించిన డబ్బులను కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. భవన నిర్మాణ సంఘం నాయకులు కనకయ్య, రాములు కనకయ్య పాల్గొన్నారు.

అవసరం మేరకు సోషల్ మీడియాను ఉపయోగించాలి

చేర్యాల, మే 26 : అవసరం మేరకు సోషల్ మీడియాను ఉపయోగించాలని హుస్నాబాద్ షీటీమ్ బృందం సభ్యులు కోరారు. సోమవారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు షీటీమ్ బృందం మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ తదితర వాటి వల్ల కలిగే నష్టాలు, రక్షణ కోసం ఉన్న చట్టాల పై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలియజేయవద్దని, మైనర్లు డ్రైవింగ్

చేర్యాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ బృందం

చేయవద్దన్నారు.రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే 100 లేదా సెల్: 8712 667434 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో షీటీమ్ బృందం సభ్యులు ప్రశాంతి, స్వప్న, కృష్ణ పాల్గొన్నారు.

గంజాయి,గుడుంబా నిర్మూలనకు కృషి

చేర్యాల, మే 26 : చేర్యాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో గంజాయి, గుడుంబా నిర్మూలనకు కృషి చేస్తానని ఎక్సైజ్ సీఐ నర్సింహులు అన్నారు. చేర్యాల ఎక్సైజ్ సీఐగా ఇటీవల విధుల్లో చేరిన నర్సింహులును చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు పుర్మ వెంకట్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గంజాయితో పాటు గుడుంబాను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చేర్యాల

చేర్యాల ఎక్సైజ్ సీఐని సన్మానిస్తున్న పుర్మ వెంకట్‌రెడ్డి

సర్కిల్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాల ప్రజలు ఎక్సైజ్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.ఆయనతో ఎక్సైజ్ ఎస్సైలు సురేశ్, సువర్ణ, సిబ్బంది ఉన్నారు.

పెద్దమ్మ ఆలయానికి విరాళం

మర్కూక్, మే 26: మండలంలోని ఎర్రవల్లిలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి దేవాలయానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కూక్ కరుణాకర్‌రెడ్డి లక్ష రూపాయల విరాళం సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, కేసీఆర్ హయాంలో పండుగలకు ప్రాధాన్యం కల్పించారన్నారు. మండలంలోని వర్ధరాజస్వామి ఆలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ హయాంలోనే మండలంలోని అన్ని

ఎర్రవల్లి పెద్దమ్మ ఆలయానికి విరాళం అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి

గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, అచ్చంగారి భాస్కర్, సాయిని మహేశ్, ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని స్వామి, సీహెచ్ స్వామి, కుంట సత్యం, బాల చంద్రం, మల్లేశం పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనకు కృషిచేయాలి

అక్కన్నపేట, మే 26: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్ కోరారు. జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర సోమవారం మండలంలోని మల్లంపల్లి, చౌటపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి ,ఏపీఎం శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, ఉప్పుల కుమార స్వామి, అక్కన్నపేట మండల ఇన్‌చార్జి వేముల జగదీశ్, జేఏసీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

డ్రగ్స్ సరఫరా, వినియోగం అంతం చేద్దాం

సిద్దిపేట కమాన్, మే 26 : జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చేయాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ ఎక్కడి నుంచి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని, సోషల్ మీడియాలో డ్రగ్స్ అవరేనెస్ వీడియోలు, ఫొటోలతో ప్రచారం చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

కల్పించాలన్నారు. డ్రగ్స్ బారిన పడినా, పిల్లల ప్రవర్తనలో తేడావచ్చినా వెంటనే వారిని జిల్లా దవాఖానలో డి-అడిక్షన్ సెంటర్‌కి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ శాంతి, అర్‌అండ్‌బీ డీఈ వెంకటేశ్, నేషనల్ హైవే, ట్రాఫిక్, పోలీసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సిద్దిపేట టౌన్,మే 26 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిద్దిపేట వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు సూచించారు. సర్కిల్ పరిధిలో సోమవారం గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకు నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమంగా గంజాయి రవాణా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

- ప్రజలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట ,మే 26: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి ప్రజలను మోసం చేసిందని.. నేడు రెండు పంటలు పండుతున్నాయంటే కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే సాధ్యమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులో జరుగుతున్న చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ఠలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చౌడలమ్మ ఆలయానికి రూ.లక్ష రూపాయల విరాళం అందజేశారు. నిర్వాహకులు హరీశ్‌రావును సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ పుల్లూరు గ్రామం అంటే.. పుల్లూరు బండజాతర గుర్తుకు వస్తుందన్నారు. నేడు చౌడలమ్మ ప్రతిష్ఠ జాతరలాగా జరుగుతుందన్నారు. చౌడలమ్మ దయతో ఈ ప్రాంతం ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. పుల్లూరు నుంచే రింగ్ రోడ్డు.. పుల్లూరు యాదవ సంఘాన్ని అభివృద్ధి చేశామని, మొదటి సంఘానికి భవనం కట్టించామని, ఇంకో సంఘానికి రూ. 3లక్షల 50 వేలు ఇచ్చినట్లు తెలిపారు. యాదవులకు 25 గొర్రెల షెడ్లు కట్టి ఇచ్చినట్లు గుర్తుచేశారు. గొర్రెలషెడ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.10 లక్షలు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

నిధులు నిలిపి వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రంగనాయకసాగర్ ద్వారా సిద్దిపేటలో ఎండాకాలం కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రూ.200 పింఛన్‌ను రూ.2000లకు పెంచారన్నారు. అధికారంలోకి రాగానే నాలుగు వేల పింఛన్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇచ్చే పింఛన్‌లో రెండు నెలల పింఛన్ ఎగొట్టారన్నారు.. మహిళలకు రూ.2500, తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి యాదవ్, ప్రభాకర్ వర్మ, మాజీ సర్పంచ్‌లు నరేశ్‌గౌడ్, తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ లతావెంకట్,నాయకులు ఉడుత రవి, రవి,శ్రీనివాస్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

గజ్వేల్: ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ బాబునాయక్, ఏవో నాగరాజు

మద్దూరు(ధూళిమిట్ట), మే26: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖ అధికారి బూరెల రామకృష్ణ అన్నారు. సోమవారం మద్దూరులోని ఫర్టిలైజర్ దుకాణాలను మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు విత్తన షాపుల నుంచి రసీదులు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. షాపు యజమానులు స్టాక్ రిజిస్టర్లు, బిల్‌బుక్కులు, ఇతర రికార్డులు తప్పకుండా మెయింటెన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో రాజు, ఫర్టిలైజర్ షాపు యజమానులు పాల్గొన్నారు.

తొగుటలో...

మిరుదొడ్డి, మే 26 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఫర్టిలైజర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తొగుట ఏవో మోహన్ అన్నారు. సోమవారం తొగుటలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఎస్సై రవికాంతరావుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీ

కొమురవెల్లి, మే 26 : మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను సోమవారం కొమురవెల్లి ఎస్సై లింగంపల్లి రాజు, ఏవో వెంకట్రామమ్మతో కలిసి తనిఖీ చేశారు. సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్

మద్దూరులో ఫర్టిలైజర్‌షాపును తనిఖీ చేస్తున్న ఏవో రామకృష్ణ, ఎస్సై మహబూబ్

బిల్‌బుక్కులతో పాటు దుకాణాల్లో ఉన్న విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులు అమ్మే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గజ్వేల్‌లో

గజ్వేల్, మే 26: నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ చట్టం అమలుచేసి కేసులు నమోదు చేస్తామని ఏడీఏ బాబునాయక్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం గజ్వేల్‌లోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు విధిగా విత్తనాలు,ఎరువులు, పురుగుల మందుల లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. దుకాణాల ముందు ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు వెంటనే రసీదులు ఇవ్వాలన్నారు. అధిక ధరలకు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏవో నాగరాజు పాల్గొన్నారు.

మిరుదొడ్డి: తొగుటలో ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏవో మోహన్

వృద్ధాశ్రమంలో అన్నదానం

సిద్దిపేట టౌన్,మే 26 : అన్నిదానాల్లో అన్నదానం గొప్పదని వాసవి క్లబ్ అధ్యక్షుడు మురంశెట్టి కుమార్ అన్నారు.వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధాశ్రమంలో కృష్ణమూర్తి రాధ దంపతుల సహకారంతో అన్నదానం చేశారు. పార్వతిపద్దిని సహిత రామలింగేశ్వరస్వామి దేవాలయ మహిళా కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మరాములు, గందే ఈశ్వర్ చరణ్, తిరు

సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద అన్నదానం చేస్తున్న మహిళలు

పతి, సత్యనారాయణ, ధనలక్ష్మి, సదాశివుడు, అరుణ, రేణుక, వీరేశం పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

అక్కన్నపేట, మే 26: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి రేవతి అన్నారు. సోమవారం మండలంలోని అంతకపేటలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరానికి నాలుగున్నర లక్షలలోపు ఆదాయం కలిగిన వారికి కోర్టు కేసుల పరిష్కారం విషయంలో న్యాయ సహాయం అందించేందుకు ప్రతి మండలంలో న్యాయసేవాధికార సంస్థ కృషిచేస్తుందన్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలను క్రమశిక్షణతో పెంచితే సమాజంలో



అంతకపేటలో మాట్లాడుతున్న జడ్జి రేవతి

నేరాలను అరికట్టవచ్చన్నారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులను కక్షిదారులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీపీ ఒగ్గోజు సదానందం, న్యాయవాదులు రామకృష్ణ, శ్రీదేవి, దికొండ ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్ పాల్గొన్నారు.

సాదత్‌అలీకి అరుదైన గౌరవం

దుబ్బాక,మే26: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాదత్ అలీకి అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో ఎమర్జింగ్ అచీవర్స్ అవార్డు కౌన్సిల్ , రాజ్యాంగబద్ధమైన క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా-సామాజిక సేవా రంగంలో సోమవారం సాయంత్రం రాజ్యసభ సభ్యుడు నరేశ్ బన్సల్ చేతుల మీదుగా సాదత్‌అలీ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 20 ఏండ్లుగా భౌతిక, రసాయన

రాజ్యసభ సభ్యుడు నరేశ్‌బన్సల్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్నసాదత్ అలీ

శాస్త్రంలో పలు రకాల కృత్యాల తోపాటు లోకాస్ట్ నోకాస్ట్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

భూ భారతికి సర్వేయర్ల సేవలు అవసరం

సిద్దిపేట టౌన్,మే 26 : భూభారతి చట్టం అమలు కోసం సర్వేయర్ల సేవలు అవసరమని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ల్యాండ్ సర్వే రికార్డ్స్‌శాఖ ద్వారా లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపిక వారికి కొనసాగుతున్న శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూ కొలతల సమస్యలు పరిష్కరించడానికి లైసెన్స్ సర్వేయర్లను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం వద్ద సర్వేయర్ల కొరత ఉందని, అర్హత కలిగిన వారిని ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ ఇచ్చి లైసెన్స్ సర్వేయర్లుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రజావాణిలో అధిక దరఖాస్తులు భూసంబం ధమైనవే వస్తున్నాయన్నారు. అంతకు ముందు శిక్షణ పొందుతున్న వారికి సర్వే మెటీరియల్ కిట్ అందజేశారు. అదనపు కలెక్టర్ అబ్దుహమీద్, ఆర్డీవో సదానందం, ల్యాండ్ సర్వే ఏడీ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

సర్వేయర్లకు మెటీరియల్‌కిట్ అందజేస్తున్న కలెక్టర్ మనుచౌదరి

అర్జీలను త్వరగా పరిష్కరించాలి

సిద్దిపేట,మే26: ప్రజావాణిలో వచ్చే అర్జీలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భూసంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్లు,

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

ఇతర అర్జీలు మొత్తం 73 వచ్చాయన్నారు. డీఆర్‌వో నాగరాజమ్మ, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, అధికారులు పాల్గొన్నారు.

సీపలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

బెజ్జంకి, మే 26: మహిళా సంఘాల్లో పని చేస్తున్న సీపలు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ విద్యాసాగర్ అన్నారు. మండలంలోని బేగంపేటలోని స్వాతివీవోలోని వర్ధిని స్వయం సహాయక సంఘంలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఫిర్యాదుపై సోమవారం ఆయన విచారణ చేపట్టారు. సంఘంలోని రూ.2 లక్షలను సీఏ వాడుకుందని గుర్తించగా వాటిని చెల్లించినట్లు తెలిపారు.గ్రామంలోని అన్ని సంఘాలపై ఆడిట్

బేగంపేటలో విచారణ చేస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్ విద్యాసాగర్

చేపిస్తామని, తుది నివేదికను డీఆర్డీవోకు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట ఏపీఎం నర్సయ్య, సీసీలు సారయ్య, తిరుపతి, వీవోఎస్, వీవోలు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే 'గుణాత్మక విద్య'

దుబ్బాక,మే26: ప్రభుత్వ పాఠశాలల్లోనే 'గుణాత్మక విద్య' అందుతుందని దుబ్బాక ఎంఈవో ప్రభుదాస్ అన్నారు. సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట, దుంపలపల్లిలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మరికొన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేపట్టి బడీడు పిల్లలను గుర్తించారు. ప్రైవేట్ బడుల కంటే సర్కారు బడుల్లోనే గుణాత్మక విద్యతో పాటు ఉచితంగా భోజనం, దుస్తులు, పాఠ్యపుస్తకాలతోపాటు మౌలిక వసతులు ఉంటాయని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిన్ననిజాంపేట,

దుంపలపల్లిలో బడిబాటలో పాల్గొన్న ఎంఈవో ప్రభుదాస్, ఉపాధ్యాయులు

రామేశ్వరంపల్లి గ్రామాల్లో నిర్వహించిన బడిబాటలో ఎంఈవో అంజయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ తాళ్ల నవీన్‌కుమార్, పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజేశం,ఇస్మాయిల్, జ్యోతిప్రియ,రవి, సుధాకర్ పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

సిద్దిపేట, మే 26 : అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎం.మనుచౌదరి సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అటవీశాఖ ఆధ్వర్యంలో 2025 వనమహోత్సవం నిర్వహణపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనమహోత్సవం ద్వారా జిల్లాలో 22,47,800 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా, జనగామ నుంచి దుద్దెడ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటేందుకు చాలా అవకాశం ఉందన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించేలా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6 నుంచి 19వతేదీ వరకు నిర్వహించాలని ఆదేశించారు. బడీడు పిల్లలందరూ తప్పకుండా బడికి వెళ్లి చదువుకో

మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరా సౌరగిరి జలవికాసం ద్వారా ఆర్‌వోఎఫ్‌ఆర్ కలిగిన గిరిజన లబ్ధిదారుల భూముల అభివృద్ధి, సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి ఎం.జోజి, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, డీపీవో దేవకీదేవి, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, డీటీడీవో అఖిలేశ్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌మూర్తి, వ్యవసాయ, హార్టికల్చర్, రెడ్కో, గ్రౌండ్‌వాటర్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

నారాయణరావుపేట, మే 26 : విద్యార్థుల ఉన్నత విద్యనభ్యసించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మాజీ ఎంపీటీసీ హరీశ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని గుర్రాలగుంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల టెన్త్ ఫలితాల్లో 500 మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నేడు ఎమ్మెల్యే పల్లా పర్యటన

చేర్యాల, మే 26 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల పట్టణంలో మంగళవారం పర్యటించను న్నారు.చేర్యాల పట్టణంలోని రేణుకా గార్డెన్స్‌లో చేర్యాల టౌన్, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూళిమిట్ట మండలాలకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేయనున్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తల కుటుంబాలను కలిసి వారిని పరామర్శించనున్నారు. ఎమ్మెల్యే పల్లా పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ